



## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి కడుపులోకి దిగిన నుప రాడ్డు...

# క్లిష్ట మైన చికిత్స తో ప్రాణాలు నిలిపిన ' రివర్ 'వైద్యులు

**మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):** ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో కడుపులోకి ఇనుప రాడ్డు దిగిన వ్యక్తి కి పట్టణంలోని అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి వైద్యులు మూడు గంటలకు పైగా శ్రమించి,అరుదైన చికిత్స అందించి ప్రాణాలు నిలిపిన సంఘటన జరిగింది. ఈనెల 23 వ తారీఖున వేములపల్లి మండలం బుగ్గబాయి గూడెం కు చెందిన అంజిరెడ్డి అనే వ్యక్తి తన బైక్ పై ఇంటికి వెళుతూ ప్రమాదశాత్తు ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో అందులోని ఐరన్ రాడ్ ఒకటి అతని కడుపులోకి చొచు

వివరాలు 5లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 1 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



- కల్వర్టులకు అడ్డుగా భవన నిర్మాణాలు
- నిద్రమత్తులో అధికారులు
- గ్రామపంచాయతీ సమీపంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకోని పంచాయతీ అధికారులు

## ఆక్రమిస్తే...

# అడిగేవారేవరు



*చౌటుప్పల్ మార్చి 31 ( ప్రజా జ్యోతి)*

అనుమతి లేకుండా ప్రధాన రోడ్డు పక్కన దర్జాగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. చెరువులో నుంచి నీరు వచ్చే కాలువకు అడ్డుగా మట్టి పోసి మరి భవనం నిర్మాణాలు చేస్తున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఆయా శాఖల అధికారులు నిద్రమత్తు వీడడం లేదు.పచ్చని వ్యవసాయ భూములలో వాణిజ్యపరమైన నిర్మాణాలు జరుగుతున్నాయి.

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ పంచాయతీ రెవిన్యూ పరిధిలోని కిష్టయ్య కుంట నుంచి వచ్చే నీటి కాలువ, కల్వర్టుకు అడ్డంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. గ్రామపంచాయతీ సమీపంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పంచాయతీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు.

**- అనుమతి లేకుండా నిర్మాణాలు**

వ్యవసాయ భూములలో నిర్మాణాలు చేయాలంటే కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంది. కానీ అక్రమార్కులు అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు.మొదట నిర్మాణం చేయబోయే భూమిని వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలి.ఇందుకోసం ప్రభుత్వానికి కొద్ది మొత్తంలో రుసుము చెల్లించి నాలా కన్వెన్షన్ చేయాలి. అంతేకాకుండా గ్రామ పంచాయతీ నుంచి ఎన్వోసీ లెటర్ పొందాలి. ఏ విధమై న అనుమతులు లేకుండా నిబంధనలను తుంగలో తొక్కుతూ పలువూరు అనుమతి లేకున్నా నిర్మాణాలు చేపడుతున్నారు.

వివరాలు 5లో..

## ఇరు వర్గాల ఘర్షణ, పలువురికి గాయాలు

- యువకుల పంచాయతీ, అది కాస్త ముదిరి పెద్దల ఘర్షణ
- 5 ఇండ్లు, 5 ద్విచక్ర వాహనాలు ధ్వంసం
- పలువురికి గాయాలు, ఆస్తుల ధ్వంసం
- ఆధిపత్య పోరే కారణమా ?
- గ్రామంలో పోలీస్ బందోబస్తు



**చింతలపాలెం మార్చి 31 (ప్రజా జ్యోతి) :** యువకుల మధ్య ఘర్షణ చిలికి చిలికి గాలివానగా మారి పెద్దల రంగ ప్రవేశం, ఆధిపత్య పోరులో భాగంగా గ్రామంలోని పెద్దలు రెండు వర్గాలుగా

వివరాలు 6లో..

## భువనగిరిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**భువనగిరి,మార్చి 31 (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే పట్టణం లోని ఈద్గా ఆవరణలోకి చేరుకున్న ముస్లిం లు సామూహికంగా ప్రత్యేక నమాజు చేశారు.పట్టణంలోని



వివరాలు 3లో..

## కోదాడలో ఘనంగా రంజాన్ వేడుకలు



**కోదాడ టౌన్, మార్చి 31 (ప్రజా జ్యోతి):** కోదాడలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు కాంగ్రెస్ పార్టీ పట్టణ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.కె అలీ భాయ్ నివాసంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు వారి కుటుంబానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఆవుదొడ్డి ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను పురాతన పద్ధతిలో గుర్రం పై ఈదిగకు వెళ్లిన పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ నజీర్

**కోదాడ టౌన్ ,మార్చి 31 ( ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ముస్లింల ఆరాధ్య దైవం రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కోదాడ పట్టణ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ నజీర్ మాత్రం పురాతన పద్ధతి లో గుర్రం పై వచ్చి మషిద్ కు వెళ్ళిదర్శించ ుకొని అందరినీ ఆశ్చర్య పరిచాడు .రంజాన్ పండుగ గురించి మాట్లాడుతూ ముస్లింలు ఎంతో భక్తితో రంజాన్ మాసంలో ఒక్కపొద్దులతో ఉండి మాసం పూర్తి అయిన తర్వాత నెల పొడుపు చూసి రంజాన పర్వదినాన్ని జరుపుకోవడం ఎంతో పుణ్యంగా భావింప బడుతుందని అలాంటి ఈ పండుగను పూర్వీకుల పద్ధతిలో గుర్రం పై వెళ్లి ఇష్ట దైవాన్ని దర్శించుకున్నందున్న తన మనస్సుకు ఎంతో ఆనందం అనిపించిందని అన్నారు గుర్రం పై తాను వచ్చిన సన్నివేశాన్ని చూసి ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారన్నారు



## రచనలు సమాజాభివృద్ధికి తోడ్పడాలి :సిపిఎం నాయకులు

### డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలువురి కి సన్మానం



**చిట్యాల మార్చి 31(ప్రజా జ్యోతి)** నేటి రచనలు సమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల లో సోమవారం నాడు డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ ల ఆధ్వర్యంలో పలు రంగాల్లో ప్రతిభ గల వారిని గుర్తించి సన్మానం చేయటం జరిగింది.ఈ సందర్భంగా యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ సాధించి, ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ గా ఉద్యోగం పొందిన వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా ప్రవీణ్ రెడ్డి,ప్రమోధ సాహితీ సమితి ద్వారా ఉగాది పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్టులు, కవి,రచయిత లు పాటి మోహన్ రెడ్డి,మిర్యాల ప్రకాష్, ఉపాధ్యాయ వృత్తి నుండి లెక్చరర్ గా ఉద్యోగం పొందిన దాసరి శ్రీరాములు,పలు సేవా కార్యక్రమాలు చేసి మనం ఫౌండేషన్ ద్వారా డాక్టరేట్ అవార్డు పొందిన బొడ్డు బాబురావు లను శాలువాలతో సన్మానించారు.పలు రంగాల్లో ప్రతిభ చూపిన వారికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరారు.సన్మాన గ్రహీతలు నర్రా ప్రవీణ్ రెడ్డి, పాటి మోహన్ రెడ్డి ,మిర్యాల ప్రకాష్ లు మాట్లాడుతూ తెలివి తేటలు ఎవరి సొత్తు కాదని,ఏ రంగమైనా కష్టపడిన వారికి తగిన ఫలితం ఉంటుందని అన్నారు.సేవలకు గుర్తించి సన్మానం జరిపే యువజన, విద్యార్థి విభాగాల నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, బూరుగు గోపి,ఐతరాజు యాదయ్య, గాదె ఎల్లేష్, సిపిఎం నాయకులు శీలా రాజయ్య, ఏళ్ల మారయ్య ,సిలివేరు యాదయ్య, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, తిరుపతి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దానధర్మాలకు ప్రతీకగా రంజాన్ మాసం

### 1500 మంది పేదలకు 20 నుండి 30 లక్షల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశాం

### మౌలానా అహ్మద్ నద్వి





**కోదాడ టౌన్, మార్చి 31 ( ప్రజా జ్యోతి):** దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం అని బాబు చారిటీబుల్ ట్రస్ట్ బాధ్యులు మౌలానా అహ్మద్ నద్వి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఈద్గాలో ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం 30 రోజులు కోదాడ పట్టణంలో 1500 మంది పేదలకు 20 నుండి 30 లక్షల విలువగల పది రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు ప్రతి ఏడాది నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలిపారు. పేదలకు సహాయం చేయడంతోనే తృప్తి కలుగుతుందన్నారు.



# 30 ఏళ్ల తరువాత పాఠశాల చెంతకు

### పాత జ్ఞాపకాలు.. తీపి గుర్తుల కు వేదికైనా వెంపటి పాఠశాల ఘనంగా ఆత్మీయ కలయిక



**తుంగతుర్తి, మార్చి 31,(ప్రజా జ్యోతి)** మనకు తెలిసిన వ్యక్తే కొద్ది రోజుల తర్వాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడుతాం.. అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం, కొందరు.. పెళ్లిళ్లు చేసుకొని మరికొందరు ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ 30 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసిన వారి ఫీలింగ్స్ ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు. ఆత్మీయ సమ్మేళనంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవధులుండవు.. ఆ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి లో సోమవారం 1990- 91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ కలయిక కు ప్రాథమిక పాఠశాల వేదికైయింది.ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది చిన్ననాడు మనతో చదువుకున్న దోస్తులు.. వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి.. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో.. అలానే ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు.. చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు.. వారితో కలిసి ఆడిన ఆటలు.. చిన్న చిన్న గ్యాంగ్లు.. అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ మాజీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు



**భువనగిరి,మార్చ్ 31(ప్రజాజ్యోతి)**భువనగిరి పట్టణంలోని ఇస్లాంపుర మసీదులో,పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అహ్మద్,జమాల్ షరీఫ్ ఫారోఖి ని మరియు డాక్టర్ అవేజ్ గార్లను,ఇతర ముస్లిం మైనార్టీలను కలిసి రంజాన్,శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,ఈ సందర్భంగా మసీద్ కమిటీ ఉపాధ్యక్షులు, ఎండి ఆసిమ్ మాట్లాడుతూ రంజాన్ నెల ప్రారంభమైన నాటి నుండి, 29వ వార్డులోని, ఇస్లాంపూర మసీదు,వద్ద మరియు ఇతర మసీదుల వద్ద, పండుగ వరకు పారిశుద్ధ్య పనులు, మంచినీటి వసతి మరియు లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారనిఎల్లప్పుడూ ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటూ వారి సమస్యలు ఎప్పటి కప్పుడు తీరుస్తు న్నారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన వారిలో మసీద్ కమెటీ పెద్దలు సయ్యద్ అఫ్జల్,ఎండీ బర్కత్ మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ అహ్మద్,ఉపాధ్యక్షులు ఎండి ఇస్తియాక్ అహ్మద్,ఇస్లాంపుర యూత్ నాయకులు,ఎండీ ఆసిఫ్,ఎండీ అలీ ఎండీ షేరు, ఎండీ ఆదిల్,ఎండీ ఆరిఫ్ ఎండీ ఆమెర్,ఎండీ షకీల్,ఎండీ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో ఘనంగా రంజాన్ వేడుకలు

## - ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి









**భువనగిరి,మార్చి 31 (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే పట్టణం లోని ఈద్గా ఆవరణలోకి చేరుకున్న ముస్లిం లు సామూహికంగా ప్రత్యేక నమాజు చేశారు.పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో గల ఈద్గా ఆవరణలో మౌలానా ఫెరోజ్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అదేవిధంగా పట్టణ శివారులోని పాత ఈద్గా ఆవరణలో మౌలానా తౌసీఫ్ ఆధ్వర్యంలో ఉదయం 9:30 గంటలకు ప్రత్యేక నమాజ్ చేశారు. నమాజు అనంతరం మౌలాన ఫెరోజ్, మౌలానా తౌసీఫ్ లు రంజాన్ పండుగ ప్రాముఖ్యతతో పాటు పవిత్ర ఖురాన్ బోధనలు, శాంతి సందేశం చదివి వినిపించారు. వేలాది మంది ముస్లిం సోదరులు తమ కుటుంబ సమేతంగా ఆయా ఈద్గాలకు చేరుకుని ఉపన్యాసాలను ఆలకించారు.శాంతి, ప్రేమ, సహనం, మానవత్వం వంటి మూల్యాలను పాటించడం ద్వారా సమాజాన్ని అభివృద్ధి చేయవచ్చని స్పష్టం చేశారు.రంజాన్ మహోత్సవం వల్ల వ్యక్తిగత ఆత్మశుద్ధి, సమాజంలోని అన్ని వర్గా ల మధ్య ఐక్యత పెంపొందుతుందని వివరించారు.ప్రార్థనలు ముగిసిన వెంటనే ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

**వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం ప్రత్యేక హాజరు...**

ఈ వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన ముస్లిం పెద్దలతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరంజాన్ అనేది భక్తి,ఉపవాసం,పరస్పర ప్రేమ, సహాయ సహకారాల ఉత్సవమని అన్నారు. ఇది మత సామరస్యానికి,మానవ సంబంధాలకు ప్రతీకయని, అన్ని మతాల ప్రజలు కలిసి ఉండే భువనగిరిలో ఈ వేడుక మరింత ప్రత్యేకంగామారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతేగాక పట్టణంలోని ముస్లిం సోదరుల సమస్యలను తెలుసుకుని,ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం సంక్షేమానికి సంబంధించిన పథకాలను ప్రస్తావిస్తూ,భవిష్యత్తులో మరిన్ని ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.

**ప్రభుత్వం తరఫున ప్రత్యేక ఏర్పాట్లు...**

రంజాన్ పండుగను పురస్కరించుకుని పోలీసు, మునిసిపల్, విద్యుత్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. యాదాద్రి భువనగిరి డిసిపి అక్షాంశ్ యాదవ్ ప్రత్యేక పర్యవేక్షణలో ఆయా ఈద్గాల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.మునిసిపల్ అధికారులు మసీదుల పరిసర ప్రాంతాల్లో శుభ్రత పనులను పకడ్బందీగా నిర్వహించారు.విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుని, ఎక్కడా విద్యుత్ అంతరాయాలు లేకుండా చూసుకుంది.మసీదుల వద్ద తాగునీటి సదుపాయాలు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు.

**సాంప్రదాయ విందు..ఆనందంగా పండుగ వేడుకలు..**

రంజాన్ సందర్భంగా ప్రతి ఇంటిలోనూ భోజన విందు ఏర్పాట్లు జరిగాయి.షీర్ ఖుర్మా, బిర్యానీ, హలీం, సేమియా వంటి సంప్రదాయ వంటకాలను కుటుంబ సభ్యు లు, బంధుమిత్రులు ఆనందంగా పంచుకున్నారు.చిన్నారులు కొత్త బట్టలు ధరించి ఉత్సాహంగా రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.ఈ వేడుకల్లో హిందూ, క్రైస్తవ తదితర మతాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొని, ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరిలో రంజాన్ వేడుకలు అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంచాయి.ఈ వేడుకల్లో బిఆర్ఎస్,కాంగ్రెస్ నేతలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# నాగార్జున సత్యనారాయణ శర్మకు ఉత్తమ ఆధ్యాత్మిక ఉగాది పురస్కారం



**చిట్యాల మార్చి 31(ప్రజా జ్యోతి)**సాహితీ మేఖల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణం ఎస్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శ్రీ విశ్వా వసు నామ ఉగాది పురస్కారాల వేడుకలలో మొర్సుగూడెం గ్రామ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అర్చకులు నాగార్జున సత్యనారాయణ శర్మకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఆధ్యాత్మిక ఉగాది పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీ య ఉత్తమ పురస్కార గ్రహీత పురుషోత్తమాచార్యులు నల్గొండ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మేరెడ్డి యాదగిరిరెడ్డి సాహితీ మేఖల సమస్త అధ్యక్షులు పున్న అంజయ్య తేజస్విని సాహితీ సంస్థ అధ్యక్షులు పెందోట సోము తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు ప్రతిరూపం:మొహమ్మద్ ఫాతిమా జహంగీర్




**చిట్యాల మార్చి 31(ప్రజా జ్యోతి)** రంజాన్ మాసం ప్రతి మనిషిలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని చిట్యాల మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్ ఫాతిమా అన్నారు. రంజాన్ పర్వదినాన్ని తన నివాసంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధపార్టీల నాయకులు పలువురు ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జహంగీర్ ఫాతిమా మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో తరాబీ ప్రార్థనలతో ఎంతో పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు మొహమ్మద్ జాహేద్, మొహమ్మద్ షాహేద్, మొహమ్మద్ ఆసీఫ్, అమాన్, ఫరాన్, ఫాజ్, ఇంతియాజ్, అజ్జిమ్, కిషన్ లాడ్ ఖాధియన్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపిన పట్టణ అధ్యక్షులు,ఏవి కిరణ్ కుమార్



**భువనగిరి,మార్చి 31 (ప్రజాజ్యోతి)** రంజాన్ పండుగ ఈద్- ఉల్-ఫితర్ సందర్భంగా భువనగిరి,పట్టణ బి ఆర్ఎస్ యూత్ లీడర్,సయ్యద్ అమీర్ నివాసానికి వెళ్లి,ఈద్ ముబారక్ తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్య దర్శులు,ఏవి కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఖాజా అజిముద్దీన్ ఇట్టబోయిన గోపాల్ సిరిపంగ సుభాష్,ఈ సందర్భంగా సయ్యద్ ఆమెర్ శీర్ ఖుర్మా తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో గంగా జమున తహేజీబ్ లాగా హిందూ ముస్లిం అందరు సోదర భావంతో కలిసి మెలిసి ఉంటారని అన్నారు. ఈ సోదరాభావం ఎప్పటికి ఇలాగే కొనసాగాలని,అందరికీ ఈద్ ముబారక్ తెలిపారు

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

## - ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు



**హాలియా,మార్చి31(ప్రజా జ్యోతి)** మండల వ్యాప్తంగా పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ప్రత్యేక ప్రార్థనలో ముస్లింలు పాల్గొన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రేమ,కరుణ, ఐకమత్యం,దాతృత్వం సందేశాలతో సేవా దృక్పథ వెల్లువిరిసే ఈద్-ఉల్-ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా యొక్క కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. పలువురు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజాహర్ మొహినిద్దీన్,మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ అన్వరుద్వీన్,ఈద్గా అధ్యక్షుడు మహమ్మద్ బాబుద్దీన్, మహమ్మద్ ఫక్రుద్దీన్,నసీరుద్దీన్, మహమ్మద్ అజీమ్,షేక్ మహమూద్,ముక్తార్,మహమ్మద్ హమీద్,రషీద్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

## - ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక నమాజు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 31 (ప్రజాజ్యోతి)** రంజాన్ పండుగ పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో సోమవారం రోజున ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక నమాజు నిర్వహించారు. అనంతరం ఒకరినిఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ అబ్దుల్ సమద్ ముఫ్తి మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ మహమ్మద్ అలీ పుల్లా సయ్యద్ సాదిక్ సయ్యద్ అజ్జు మహమ్మద్ జహంగీర్ సయ్యద్ ఏజాస్ రసూల్ సయ్యద్ అబ్బాస్ నదీమ్ అన్వార్ జమీల్ అక్బర్ హైమద్ షేక్ జహంగీర్ వహీద్ గాలిబ్ సాహెబ్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.





## ఈద్-ఉల్-ఫితర్ వేడుకలో పాల్గొన్న ఉట్కూరి వేమన్ రెడ్డి

**- ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక నమాజు**





**మల్లేపల్లి, మార్చి 31 (ప్రజాజ్యోతి):** రంజాన్ పండుగ పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి కొండమల్లేపల్లి పట్టణంలోని ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రేమ, కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**గుండాల, మార్చి 31(ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతుండడంతో ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసు పనుల నిమిత్తం మండల ప్రజలు వస్తూ ఉంటారు, తాగునీటి కోసం ప్రజలకు ఇబ్బందులు పడకూడదని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన ఈరసరపు యాదగిరి గౌడ్ ను అభినందించారు.అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని హజ్ కమిటీ మెంబర్ షర్పోద్దీన్ ను తన నివాసంలో కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, ద్వాప కృష్ణా రెడ్డి, మండల పార్టీఅధ్యక్షుడు ఏలూరి రాం రెడ్డి, నాయకులు పొడిశెట్టి వెంకన్న, ఇమ్మడి దశరథ గుప్తా, చిందం ప్రకాష్, తుమ్మ డెన్నిస్ రెడ్డి, మాజీ ఎం పి టి సి కోర్న నరేష్ గ్రామ శాఖ అధ్యక్షుడుఅన్నేపర్తి యాదగిరి దేవనబోయిన ఐలయ్య, యూత్ అధ్యక్షుడు మాదురి నరేష్, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



**మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించు కొని సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గం లోని పలు గ్రామాలలో ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ప్రార్థనలలో పాల్గొన్నారు.ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా మిర్యాలగూడ, అవంతిపురం ల లోని మస్జిద్,ఈద్గా ల వద్ద నమాజ్ లో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజే శారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి అల్లా కృపకు పాత్రులు కావటం భగవంతుని అనుగ్రహం అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు. అనంతరం ముస్లిం నాయకులు ఇచ్చిన విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిరుమర్రి లింగయ్య, ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, సలీమ్, ఆరిఫ్, మహబూబ్ అలీ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## చిట్యాల పట్టణంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థనలు



**చిట్యాల మార్చి 31(ప్రజా జ్యోతి)**చిట్యాల పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముఖ్యంగా వక్ఫ్ బోర్డ్ బిల్లు కి వ్యతిరేకంగా మాజీ మండల కోఆప్షన్ నెంబర్ ఎస్కే ఇబ్రహీం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నల్ల కండువాలు ధరించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జహంగీర్,అన్వర్,కరీం భాయ్,ఎస్ కే ఫరీద్,ఎస్ కే జావీద్, చిట్యాల పట్టణంలోని మసీదుల మౌలానాలు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



**రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు**

చిట్యాల పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రంజాన్ పండుగ జరుపుకుం టున్న ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జడల చిన్న మల్లయ్య కోనేటి కృష్ణ,సిలువేరు శేఖర్, ఎస్ కే అప్సర్,ఎస్కే ఇబ్రహీం,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## సోదరభావంతో పండగలు జరుపుకోవాలి

**- ముస్లిం లకు మంచినీళ్ల పంపిణీ**




**మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):** కుల మతాలకతీతంగా సోదర భావంతోపండుగలు జరుపుకోవాలని ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ కోరారు. అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక బంగారిగడ్డ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు మంచినీళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వారికి సహాయ పడాలనే ఆలోచనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. సంస్కృతిసాంప్రదాయాలను ఒకరికొకరు గౌరవించు కోవాలని కోరారు. కార్పొ రేట్ వైద్యం తక్కువ ఖర్చు తో పేదలకు అందించేందు కు అపోలో రీచ్ ఆస్పత్రి ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాక్దుం పాషా, మున్సిపల్ మాజీ ఫ్లో లీడర్ ఎండి ఇలియాజ్, బాలేషహీద్, హబీబ్, బుల్లెట్ బాబా, ట్రాలీ రహమాన్ తిరునగర్ అభి తదితరులు పాల్గొ న్నారు.

## ఉత్సవాల కమిటీ చైర్మన్గా కొండమడుగు మల్లేష్ ఎన్నిక

**మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం**
**- ఉత్సవ కమిటీ చైర్మన్ కొండమడుగు మల్లేష్**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 31 (ప్రజాజ్యోతి)** మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రాం మాజీ జడ్పీటీసీ కొంగరి భాస్కర్ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ కొండమడుగు మల్లేష్అన్నారు. మున్సిపాలిటీలోని ముక్తపుర్ గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠపన కమిటీ కొండమడుగు ఎల్లస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధులుగా ప్రతిష్టపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవలా కమిటీ చైర్మన్ గా కొండమడుగు మల్లేశం వైస్ చైర్మన్ కొండమడుగు శ్రీకాంత్ కార్యనిర్వాహక కార్యదర్శి కొండమడుగు ప్రభాకర్ కార్యదర్శి మరాఠి లింగస్వామి ప్రచార కార్యదర్శి పోతగాళ్ల రవి డైరెక్టర్స్ కొండమడుగు శ్రీనివాస్ నరేందర్, పోతగల్ల రవి కొండమడుగు భాస్కర్ బాలరాజు భాను భానుప్రకాష్ పవన్ గౌరవ సలహాదారులు కొండమడుగు రాజు ఎల్లస్వామి స్వామి కుమార్ సలహాదారులు కొండమడుగు రోషన్, ఇస్తారి,శ్రీను, దేవిగారి ధనుంజయ, మీసాల శ్రీను కొండమడుగు కృష్ణస్వామి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష డప్పులు వేయి గొంతుకల పట్టణ అధ్యక్షుడు కొండమడుగు మల్లేష్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొండమడుగు రవి కొమ్ము జగన్ పోతగాళ్ల నర్సింహా మల్లయ్య యాదయ్య కొండమడుగు రమేష్ శివరాజ్ అశోక్ అశోక్ పాండు దేవిగారి రాము బూడిద పరమేష్ పెరుమాండ్ల అశోక్ కొండమడుగు బాలకృష్ణ ఉప్పలయ్య పోతగాళ్ల కిషన్ పోతగాళ్ల తరుణ్ ప్రవీణ్,గిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**నడిగూడెం, మార్చి 31, ప్రజా జ్యోతి:** రంజాన్ పర్వదిన పురస్కరించుకొని సోమవారం నడిగూడెంలో ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం నెలరోజుల పాటు రంజాన్ మాసంలో కటోర దీక్షలు చేసి ఎంతో పవిత్రంగా ప్రార్థన చేస్తారని తెలిపారు. మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు దున్నా శ్రీనివాస్, నాయకులు బాణాల నాగరాజ్, వేపూరి సుధీర్,పాత్రికేయులు మొలుగూరి గోపి,గుండు లింగరాజ్,దున్న శ్రీకాంత్, ముస్లిం సోదరులు అఫ్జల్, షేంషర్ బేగ్,ఇస్మాయిల్,గులాం, షాకీర్ బేగ్, మౌలానా, రియాజ్, పాల్గొన్నారు.



# అక్రమిస్తే... అడిగేవారెవరు

## - కల్వర్టులకు అడ్డుగా భవన నిర్మాణాలు - నిద్రమత్తులో అధికారులు




**చౌటుప్పల్ మార్చి 31 ( ప్రజా జ్యోతి)** అనుమతి లేకుండా ప్రధాన రోడ్డు పక్కన దర్జాగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. చెరువులో నుంచి నీరు వచ్చే కాలువకు అడ్డుగా మట్టి పోసి మరి భవనం నిర్మాణాలు చేస్తున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఆయా శాఖల అధికారులు నిద్రమత్తు వీడడం లేదు.పచ్చని వ్యవసాయ భూములలో వాణిజ్యపరమైన నిర్మాణాలు జరుగుతున్నాయి. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ పంచాయతీ రెవిన్యూ పరిధిలోని కిష్టయ్య కుంట నుంచి వచ్చే నీటి కాలువ, కల్వర్టుకు అడ్డంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. గ్రామపంచాయతీ సమీపంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పంచాయతీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు.

**- అనుమతి లేకుండా నిర్మాణాలు**

వ్యవసాయ భూములలో నిర్మాణాలు చేయాలంటే కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంది. కానీ అక్రమార్కులు అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు.మొదట నిర్మాణం చేయబోయే భూమిని వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలి.ఇందుకోసం ప్రభుత్వానికి కొద్ది మొత్తంలో రుసుము చెల్లించి నాలా కన్వెన్షన్ చేయాలి. అంతేకాకుండా గ్రామ పంచాయతీ నుంచి ఎన్వోసీ లెటర్ పొందాలి. ఏ విధమైన అనుమతులు లేకుండా నిబంధనలను తుంగలో తొక్కుతూ పలువూరు అనుమతి లేకున్నా నిర్మాణాలు చేపడుతున్నారు.

**- కాలువలు, కల్వర్టులకు ఆడ్డంగా నిర్మాణాలు**

నిర్మాణాల జరుగుతున్న స్థలం నుంచి కొద్ది దూరంలో కిష్టయ్య కుంట ( చెరువు) ఉంది. కిష్టయ్యకుంట నుండి వచ్చే నీరు లక్కారం చెరువులోకి వెళ్తుంది. ఇందులోకి నీరు వచ్చే ప్రధాన కట్టు కాలువ లో ఒకటైన మార్గాన్ని ధ్వంసం చేసి చెరువులోకి నీరు రాకుండా భవనాలు నిర్మిస్తున్నారు.అయితే వర్షాకాలంలో కురిసిన నీరు కాలువ ద్వారా లక్కారం చెరులోకి పోయే అవకాశం ఉంది. కొయ్యలగూడెం దేవలమ్మ నాగారం ప్రధాన రోడ్డుపక్కనే ఈ తతంగం జరుగుతున్న ఇరిగేషన్,గ్రామ పంచాయతీ అధికారులు స్పందించకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.




# ప్రమోద సాహితీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

## - ప్రముఖ కవులకు ఉగాది పురస్కారాలు




**చిట్యాల మార్చి 31(ప్రజా జ్యోతి)** ప్రతి కవికి ఒక సామాజిక లక్ష్యం ఉంటుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం నాడు చిట్యాల పట్టణంలో ప్రమోద సాహితీ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణము కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. విశిష్ట పురస్కారాలకు ఎంపికైన కవి డాక్టర్ సాగర్ల సత్తయ్య, కథా రచయిత కార్టూనిస్ట్ పాటి మోహన్ రెడ్డి,ద్విబాషా కవి సర్దార్ బహుదూర్ సింగ్,అభ్యుదయ కవి మిరియాల ప్రకాష్ లను ప్రమోద సాహితి సన్మానించి జ్ఞాపికలు అందజేసి మాట్లాడుతూ కవిగా నిలదొక్కుకోవడానికి చాలా శ్రమించాలని సమాజంలో ఉన్న రుగ్మతులను పోగొట్టడానికి రచనలు చైతన్య పరుస్తాయని అన్నారు. రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జ్ కు కూకుడాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రమోద సాహితీ గత 30 సం.గా కవి సమ్మేళనాలను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి మాట్లాడుతూ కవి సమ్మేళనాలలో మహిళలు కూడా పాల్గొని తమ గళ్ళాన్ని విప్పాలని చదువు ద్వారానే మహిళలను చైతన్యం పెరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు,ప్రమోద సాహితి అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, వనమా వెంకటేశ్వర్లు,జిట్టా నగేష్,బెల్లి సత్తయ్య కుకుడాల గోవర్ధన్,కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,తాడూరు చంద్రం, సిలువేరు నరసింహ,నర్రా బిక్షం రెడ్డి,పొన్నం లక్ష్మయ్య,సిలివేరు కృష్ణ,కాసుల ఆంజనేయులు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.







# కన్నుల పండుగ గా శ్రీ రామ కోటి యజ్ఞం ప్రారంభం

## - ఏప్రిల్ 5 వరకు కొనసాగింపు





**చౌటుప్పల్, మార్చి 31 ( ప్రజా జ్యోతి)** మండలం లోని దేవలమ్మ నాగారం లో గల ప్రాచీన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం దేవాలయం ప్రాంగణంలో మొదటిరోజు ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శ్రీరామ కోటి మహా యజ్ఞం ప్రారంభించారు. శ్రీరామ కోటి యజ్ఞం నిర్వాహకులు శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి - పుష్ప దంపతులు శ్రీరామ కోటి యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్ గుప్త మాట్లాడుతూ.. శ్రీరామ నవమి సందర్భంగా దేవలమ్మ నాగారంలో శ్రీ రామకోటి యజ్ఞం ను దాతల సహకారంతో చేపడతామన్నారు. మార్చి 31 నుండి ఏప్రిల్ 5 వరకు శ్రీ రామకోటి యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు.శ్రీ రామకోటి యజ్ఞం చేపడుతున్న వరకాంతం జంగారెడ్డి - పుష్ప దంపతులకు, ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు దాచేపల్లి మనోహర్ గుప్త శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదం లో వ్యక్తి కడుపులోకి దిగిన ఇనుప రాడ్డు...క్లిష్ట మైన చికిత్స తో ప్రాణాలు నిలిపిన ' రివర్ 'వైద్యులు





**మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):** ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో కడుపులోకి ఇనుప రాడ్డు దిగిన వ్యక్తి కి పట్టణంలోని అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి వైద్యులు మూడు గంటలకు పైగా శ్రమించి,అరుదైన చికిత్స అందించి ప్రాణాలు నిలిపిన సంఘటన జరిగింది. ఈనెల 23 వ తారీఖున వేములపల్లి మండలం బుగ్గబాయి గూడెం కు చెందిన అంజిరెడ్డి అనే వ్యక్తి తన బైక్ పై ఇంటికి వెళుతూ ప్రమాదశాత్తు ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో అందులోని ఐరన్ రాడ్ ఒకటి అతని కడుపులోకి చొచ్చుకు వచ్చింది. చిన్నప్రేగు, మూత్ర నాళాలు పగిలిపోయి మూత్రం శరీరంలోనే లీకు కావడంతో ప్రాణాపాయ పరిస్థితికి చేరుకున్నాడు. కొన ఊపిరితో ఉన్న అతన్ని మిర్యాలగూడ పట్టణంలోని అంజిరెడ్డి రివర్ ఆసుపత్రిలో చేర్పిం చగా సీనియర్ డాక్టర్ గ్యాస్ట్రో లాప్రోస్కోపీ సర్జన్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ జనరల్ సర్జన్ డాక్టర్ రామనాథరెడ్డి, డాక్టర్ అనిల్ లు మూడు గంటలకు పైగా శ్రమించి దెబ్బతిన్న పలుభాగాలకు అరుదైన శస్త్ర చికిత్సలు చేసి అతని ప్రాణాలను నిలిపారు. ఐదు రోజుల్లోనే తిరిగి అతను కోలుకునే విధంగా చేసిన డాక్టర్ల బృందం కు, ఆస్పత్రి యూనిట్ హెడ్ శ్రవణ్ కుమార్ కు క్షతగాత్రుడు అంజిరెడ్డి అతని కుటుంబ సభ్యులు సోమవారం ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చౌటుప్పల్ మార్చి 31 ( ప్రజా జ్యోతి )** మండలంలోని దేవలమ్మ నాగారం చెందిన గోలి శీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ వర్కల మహేందర్ గౌడ్ పలువురు యువకులతో కలిసి గోలి శ్రీను కుటుంబ సభ్యులు పరామర్శించి క్వింటల్ బియ్యాన్నిఅందజేశారు. గోలి శీను కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్ గౌడ్, సిలువేరు గోపాల్, జెనిగల శ్రీశైలం,సిలువేరు బిక్షం,సిలువేరు రమేష్, షేక్ హాజరత, పులిగిళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**- మాజీ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్**



**గరిడేపల్లి,మార్చి 31(ప్రజా జ్యోతి):** చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని మాజీ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారి గూడెం గ్రామంలో చనగాని వెంకట నరసయ్య జ్ఞాపకార్థం వివిఎన్ఆర్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిఎన్ఆర్ సేవా ట్రస్ట్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయిని గూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,చింతకాయల సైదులు,మండవ నాగేశ్వరరావు, పోలంపల్లి వేణు,గుండు రమణ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మునగాల (మార్చి 31) ప్రజా జ్యోతి):-** మండలంలో తాడ్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2008-09 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన పాండురంగచారి,పాషా,ఆనంద్ కిషోర్, సుబ్రహ్మణ్య, ఆహ్వానించి ఆశీర్వాదం పొందారు. అనంత రం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ తర్వాత ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్-ఫితర్ వేడుకలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు





**నిడమనూరు, మార్చి 31 (ప్రజాజ్యోతి):** రంజాన్ పండుగ పురస్కరించుకుని నిడమనూరు మండలంలో ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలో నిడమనూరు, ముకుందాపురం ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం సోదర, సోదరీమణులం దరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ,కరుణ,ఐకమత్యం సందేశాలతో సేవాత త్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ సం దర్భంగా నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నిడమానూరు యూత్ కాంగ్రెస్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, మంజుల శ్రీనివాస్,వ ఖంగిశివయాం˘య్య, కొండల్, యడవెల్లి నరేందర్ రెడ్డి,సలికంటి సత్యం,మండారి శివ,యూత్ నాయకులు , ముస్లిం సోదరులు సలీం, జహంగీర్, మహ్మద్ జానీ పాషా,షంషుద్దీన్ ,పాల్గొన్నారు

# ఇరు వర్గాల ఘర్షణ, పలువురికి గాయాలు

- యువకుల పంచాయతీ, అది కాస్త ముదిరి పెద్దల ఘర్షణ
- 5 ఇండ్లు, 5 ద్విచక్ర వాహనాలు ధ్వంసం
- పలువురికి గాయాలు, ఆస్తుల ధ్వంసం
- ఆధిపత్య పోరే కారణమా ?
- గ్రామంలో పోలీస్ బందోబస్తు







**చింతలపాలెం మార్చి 31 (ప్రజా జ్యోతి) :** యువకుల మధ్య ఘర్షణ చిలికి చిలికి గాలివానగా మారి పెద్దల రంగ ప్రవేశం, ఆధిపత్య పోరులో భాగంగా గ్రామంలోని పెద్దలు రెండు వర్గాలుగా ఏర్పడి ఘర్షణ పడ్డ సంఘటన చింతలపాలెం మండలంలోని కిష్టాపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపురం గ్రామంలోని యువకులు రెండు వర్గాలుగా విడిపోయి ఘర్షణ పడుతుంటే గ్రామంలోని వ్యక్తి ఆ యువకులకు మందలించాడు. అనంతరం హుజూర్నగర్ లో ఏర్పాటు చేసినటువంటి బహిరంగ సభకు కిష్టాపురం గ్రామం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామంలో ఘర్షణ జరిగిన విషయాన్ని తెలుసుకొని ఆధిపత్య పోరులో భాగంగా రెండు వర్గాలుగా విడిపోయి కర్రలు, రాళ్లు విసురుకొని ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ దాడులలో 5 ఇండ్లు ధ్వంసం అవ్వగా, 5 ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి, పలువురికి గాయాలు అయ్యాయి, గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న డిఎస్పి శ్రీధర్ గ్రామంలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి ఆధ్వర్యంలో 30 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**- సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**

**చింతలపాలెం మార్చి 31 (ప్రజా జ్యోతి) :** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగ వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. రంజాన్ ను పురస్కరించుకొని చింతలపాలెం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పరస్పరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకన్నారు. ముస్లిం సోదరులకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**గరిడేపల్లి,మార్చి 31(ప్రజా జ్యోతి):** భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలను నిర్వహించుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ కే చాంద్ మియా కి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షను చేయడం ప్రత్యేకతను చాటుతుందన్నా రు. రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకో వాలని కోరారు. మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసుకుని ఒకరికొకరు ఆలింగ నం చేసుకున్నారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సమానతా ్వనికి,కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని క్రమశిక్షణ,దాతృత్వం,కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి రంగనాథ్,కటికం ఆశా రమేష్, త్రిపురం అంజన్ రెడ్డి,పెండెం శ్రీనివాస్ గౌడ్, మూలగుండ్ల సీతారాం రెడ్డి, పాకాల పరమేష్,సందీప్ రామంజి ,పెండెం ముత్యాలు, బచ్చలకూరి కృష్ణ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఒక దేశం,ఒక ఎన్నిక' పై అవగాహన

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వర్లు**



**గరిడేపల్లి,మార్చి 31(ప్రజా జ్యోతి):** ఒక దేశం,ఒక ఎన్నిక' పై ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయం, వనరులు మరియు పరి పాలనా ఖర్చులు ఆదా అయ్యేలా మరియు దేశ అభివృద్ధి పనులలో కొనసాగింపు ఉండేలా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత మరియు ప్రయోజ నాలను ఆయన తెలిపారు. తరచుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల భారీ పరిపా లనా వ్యయం మరియు వనరుల వృధా జరుగుతుందని ఆయన వ్యాఖ్యానిం చారు. ఈ కార్యక్రమంలో అనంతు గురవయ్య,పోలిశెట్టి అంజయ్య,చిత్తలూరు సోమయ్య,తాళ్ళ నరేష్,పల్లే సిద్దు,చంద్రశేఖర్ రెడ్డి,జెనిగల శ్రీనివాస్,సుందరి రమేష్, కాంపాటి రాజు,ఉపేందర్ నరేష్,కృష్ణ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.